janodaya
జనోదయ
WWW.JANODAYA.COM
కరీంనగర్ శుక్రవారం 06.03.2026 సంపుటి:03 సంచిక:89 పేజీలు:08 వెల : 05
Karimnagar friday 03.06.2026 Volume : 03 Issue : 27 Pages : 08 Cost : 05
తెలుగు దినపత్రిక

## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా



02

# మారిపోతున్న పశ్చిమాసియా ముఖచిత్రం..

## ఆరో రోజుకు చేరిన ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం

**ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం నేటితో ఆరో రోజుకు చేరుకుంది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి**

**ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు పరస్పరం భీకర దాడులకు దిగుతుండటంతో మిడిల్ ఈస్ట్ ప్రాంతం రణరంగం**

**జనోదయ హైదరాబాద్,మార్చ్ 06:**

ఇరాన్ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం నేటితో ఆరో రోజుకు చేరుకుంది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలు పరస్పరం భీకర దాడులకు దిగుతుండటంతో మిడిల్ ఈస్ట్ ప్రాంతం రణరంగంగా మారింది. ఈ క్రమంలో అమెరికా సైతం రంగంలోకి దిగి ఇరాన్ వార్ షిప్ లే లక్ష్యంగా దాడులు చేపట్టింది. మరోవైపు ఇరాన్ కూడా వెనక్కి తగ్గకుండా ఇజ్రాయెల్ నగరం టెల్ అవీవ్ పై బాలిస్టిక్ మిస్సైళ్లతో విరుచుకుపడుతోంది.

ఇరాన్ కేవలం ఇజ్రాయెల్‌నే కాకుండా అమెరికా స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకుంది. బహ్రెయిన్‌లోని యూఎస్ నేవీ ఫ్లీట్ పై దాడి చేయడంతో పాటు ఖతార్‌లోని యూఎస్ ఎంబసీపై ఇరాన్ మరోసారి విరుచుకుపడింది. అమెరికా అధికారిక ప్రకటన ప్రకారం.. ఇరాన్ ఇప్పటివరకు 500కు పైగా బాలిస్టిక్ మిస్సైల్స్, 2,000కు పైగా డ్రోన్లను ప్రయోగించి యుద్ధాన్ని మరింత తీవ్రం చేసింది. అలాగే అమెరికా సైతం రంగంలోకి దిగి ఇరాన్ పై భారీ దాడులు చేస్తుంది. దీంతో మిడిల్ ఈస్ట్ కంట్రీస్‌లో పరిస్థితి ఆందోళనకరంగా మారిపోయింది.



## ఇరాన్ సుప్రీం లీడర్‌ను నేనే ఎంపిక చేస్తా : ట్రంప్

**ఇరాన్ సుప్రీం లీడర్ ను తానే ఎంపిక చేస్తానని వెల్లడించారు ట్రంప్. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.**




**జనోదయ హైదరాబాద్,మార్చ్ 06:**

ఇరాన్ వర్సెస్, ఇజ్రాయెల్అమెరికా మధ్య యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దాదాపు ఆరు రోజులుగా యుద్ధం చాలా భయంకరంగా సాగుతోంది. ఏ ఒక్కరు కూడా వెనక్కి తగ్గడం లేదు. ఇంకా ఈ యుద్ధం కారణంగా ఈ మూడు దేశాలకు సంబంధించిన సైనికులు ప్రాణాలు

..మిగతా 2లో

## ఫైనల్స్ కు భారత్ చేరడం వెనుక ధోని చక్రం తిప్పాడని పోస్టులు వైరల్ చేస్తున్నారు తలా ఫ్యాన్స్

- ఇంగ్లాండ్‌పై 7 పరుగుల తేడాతో భారత్ విజయం
- 254 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన భారత జట్టు
- జాకబ్ బెథెల్ సెంచరీతో ఇంగ్లాండ్ పోరాటం
- ముంబై వేదికగా ఉత్కంఠభరిత సెమీఫైనల్ మ్యాచ్
- న్యూజిలాండ్‌తో ఫైనల్‌కు భారత్ సిద్ధం



**హైదరాబాద్, (జనోదయ):**

టీ20 వరల్డ్ కప్ ఫైనల్స్ లో భారత్ అడుగు పెట్టింది. అందరూ ఊహించినట్లుగానే ఇంగ్లాండ్ ను చిత్తు చేసి, ఫైనల్స్ కు దూసుకు వెళ్ళింది సూర్య కుమార్ యాదవ్ సేన. ముంబై వేదికగా ఇంగ్లాండ్, భారత్ మధ్య ఉత్కంఠ భరితంగా సెమీ ఫైనల్ జరిగింది. అయితే ఈ మ్యాచ్ లో చివరి క్షణంలో ఏడు పరుగుల తేడాతో ఇంగ్లాండ్ పై విజయం సాధించింది భారత జట్టు. దీంతో ఇంగ్లాండ్ ఇంటి దారి పట్టగా, న్యూజిలాండ్ తో ఫైనల్ ఆడేందుకు భారత్ సిద్ధమైంది. ఈ మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన భారత్, ఇంగ్లీష్ బ్యాటర్ల ముందు 254 పరుగుల భారీ లక్ష్యాన్ని పెట్టింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అద్భుతంగానే ఇంగ్లాండ్ ఆటగాళ్లు రాణించారు. జాకబ్ బెథెల్ ఒక్కడే 48 బంతుల్లో 105 పరుగులు చేసి, భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. కానీ చివరలో అతడు కూడా చేతులెత్తేశాడు. దీంతో ఇండియా గెలిచింది.

**భారత్ ఫైనల్ కు వెళ్లడం వెనుక చక్రం తిప్పిన ధోని**

టీ20 వరల్డ్ కప్ లో భారత్ ఫైనల్ కు చేరిన నేపథ్యంలో మహేంద్ర ధోని పేరు మారుమోగుతోంది. అతడు చక్రం తిప్పడం కారణంగానే ఫైనల్స్ దాకా భారత్ చేరిందని సోషల్ మీడియాలో తెగ పోస్టులు పెడుతున్నారు ధోని అభిమానులు. ఇంగ్లాండ్, భారత్ మధ్య జరిగిన సెమీ ఫైనల్ చూసేందుకు ధోని ముంబై స్టేడియానికి వచ్చాడు. మ్యాచ్ పూర్తయ్యే వరకు తన భార్య సాక్షితో గ్రౌండ్ లోనే ఉన్నాడు మహేంద్ర సింగ్ ధోని. అలాగే ఇన్నింగ్స్ గ్యాప్ సమయంలో, భారత డ్రెస్సింగ్ రూమ్ లోకి వెళ్లి కీలక సూచనలు చేశాడని ప్రచారం చేస్తున్నారు. అందువల్లే ఫైనల్స్ దాకా భారత్ దూసుకు వెళ్లిందని ధోని అభిమానులు పోస్టులు పెట్టడం మొదలు పెట్టారు. అటు తెలుగు కామెంట్రీ చేసే తిరుమల శెట్టి సుమన్ కూడా ధోని వల్లే ఇండియా గెలిచిందని పేర్కొన్నారు. అయితే ఇదంతా నచ్చని వాళ్ళు కౌంటర్లు కూడా పేల్చుతున్నారు. ధోని భజన షురూ చేశారని రివర్స్ అటాక్ చేస్తున్నారు.



## జర్నలిస్టు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా మానసాని కృష్ణారెడ్డి

**జర్నలిస్టు హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తున్న జర్నలిస్టు సంక్షేమ సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జర్నలిస్టు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా మానసాని కృష్ణారెడ్డిని నియమిస్తూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చీకట్ల శ్రీనివాస్ (నిఘా శ్రీను) అధికారిక ప్రకటన విడుదల చేశారు.**



**జనోదయ కరీంనగర్, మార్చ్ 06:**

జర్నలిస్టు హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తున్న జర్నలిస్టు సంక్షేమ సంఘంకు కీలక నిర్ణయం తీసుకుంది. జర్నలిస్టు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా మానసాని కృష్ణారెడ్డిని నియమిస్తూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చీకట్ల శ్రీనివాస్ (నిఘా శ్రీను) అధికారిక ప్రకటన విడుదల చేశారు. కృష్ణారెడ్డి గతంలో పలు జర్నలిస్టు సంఘాల్లో చురుకుగా పనిచేసి విశేష అనుభవం సంపాదించారని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన, మీడియా వేతన సమస్యల పరిష్కారంలో ఆయన అనుభవం సంఘానికి ఉపయోగపడుతుందని నిఘా శ్రీను విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల్లోనూ జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంపొందించి, వారి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను కృష్ణారెడ్డి సమర్థంగా నిర్వహిస్తారని తెలిపారు. నూతన బాధ్యతల స్వీకరణపై కృష్ణారెడ్డి స్పందిస్తూ, తనపై నమ్మకం ఉంచిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని, పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న మీడియా ప్రతినిధుల సంక్షేమమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ నియామకం ద్వారా సంఘం మరింత బలోపేతమవుతుందని, జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం మరింత ఉత్సాహంగా కొనసాగుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణకు ఐపీఎస్ అధికారుల సంఖ్యను 105కు పెంచాలని కేంద్రాన్ని కోరిన సీఎం రేవంత్ రెడ్డి.**

**న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను కలిసిన రేవంత్ రెడ్డి.**

**పెరుగుతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాలర్ నేరాల నేపథ్యంలో మరిన్ని ఐపీఎస్ అధికారులు అవసరమని వివరణ.**

**ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 83 మంది ఐపీఎస్ అధికారులు ఉన్నారని సీఎం తెలిపారు.**

**రాష్ట్రంలో మావోయిస్టుల పరిస్థితి, లొంగుబాట్లపై సమావేశంలో చర్చ జరిగింది.**

**తెలంగాణ పోలీసుల పనితీరును అభినందించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా.**



**న్యూఢిల్లీ /హైదరాబాద్, మార్చి 4::**

తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్లను కేటాయించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. పెరిగిపోతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాలర్ నేరాలను అరికట్టడం, శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్, పెరుగుతున్న జనాభా, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ, కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు నేపథ్యంలో తెలంగాణకు మరింత మంది ఐపీఎస్ అధికారులు అవసరమని వివరించారు. బుధవారం ఢిల్లీలో అమిత్ షాతో ఆయన నివాసంలో సీఎం రేవంత్రెడ్డి, డీజీపీ శివధర్రెడ్డి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ విజయ్కుమార్, ఎస్ఐబీ ఐజీపీ బి.సుమతి సుమారు గంటన్నర పాటు భేటీ అయ్యారు.

..మిగతా 2లో

## సిఎం సిద్ధ రామయ్య అరుదైన రికార్డ్

**జనోదయ. బెంగళూరు, మార్చ్ 06:**

రికార్డు స్థాయిలో 17వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సిద్ధరామయ్య సీఎం పదవి ఉంటుందా.. ఊడుతుందా.. అనుకున్నారు. అయితే ఆయనకే అద్భుత అవకాశం దక్కింది. రికార్డు స్థాయిలో సీఎం సిద్ధ రామయ్య శుక్రవారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. సీఎం పదవి ఉంటుందా.. ఊడుతుందా.. అనుకున్నారు. అయితే ఆయనకే అద్భుత అవకాశం దక్కింది. రికార్డు స్థాయిలో సీఎం సిద్ధ రామయ్య శుక్రవారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. అందరి చూపు సిద్ధూవైపే అనేలా మరికొన్ని గంటలలోనే 202627 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టే



బడ్జెట్‌పై ఎంతోమంది ఆశలు పెట్టుకున్నారు. సీఎం సిద్ధరామయ్య ఆర్థికమంత్రి హోదాలో ప్రవేశపెట్టే బడ్జెట్‌కు పలు రికార్డులు ఉన్నాయి. అంతకంటే కీలకంగా పలు శాఖల మంత్రులు సైతం మాకు గ్రాంటు పెరిగేనా అనేలా మారిపోయింది. సీఎం సిద్ధరామయ్య రాష్ట్ర చరిత్రలో మరెవ్వరూ తిరగరాయలేని విధంగా 17వ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు.

# తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివ ప్రతాప్ శుక్లా తెలంగాణ నూతన గవర్నర్‌గా నియామకం అయ్యారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశంలోని పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ, మరి కొందరిని బదిలీ చేస్తూ ఇవాళ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి భవనం అధికారిక ప్రకటన విడుదల చేసింది. కీలకంగా మారిన పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సి.వి. ఆనంద బోస్ రాజీనామాను ఆమోదించారు రాష్ట్రపతి. ఈ ఖాళీతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో పాలనా సౌలభ్యం కోసం ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం కొత్త నియామకాలు జరిగాయి. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివ ప్రతాప్ శుక్లా తెలంగాణ నూతన గవర్నర్‌గా నియామకం అయ్యారు. ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించిన జిష్ణు దేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ అయ్యారు. తమిళనాడు గవర్నర్‌గా ఉన్న ఆర్.ఎన్. రవి పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ తమిళనాడు గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్ బీహార్ గవర్నర్‌గా నియమితులయ్యారు.

తరంజిత్ సింగ్ సంధు ఢిల్లీ నూతన లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఢిల్లీ ఎల్జీగా ఉన్న వినయ్ కుమార్ సక్సేనా లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బదిలీ అయ్యారు. లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న కవీందర్ గుప్తా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. నంద్ కిషోర్ యాదవ్ నాగాలాండ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. పై నియామకాలన్నీ వారు బాధ్యతలు చేపట్టిన తేదీ నుంచి అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవనం తన ప్రకటనలో పేర్కొంది.



# ఇరాన్ సుప్రీం లీడర్‌ను నేనే ఎంపిక చేస్తా: ట్రంప్

మొదటి పేజ్ తరువాయి..

ప్రాణాలు అర్పిస్తున్నారు. అటు మిడిల్ ఈస్ట్ దేశాలు కూడా వణికి పోతున్నాయి. ముఖ్యంగా ఈ మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఉన్న మన భారతీయులు నరకం అనుభవిస్తున్నారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ను తానే ఎంపిక చేస్తానని వెల్లడించారు ట్రంప్. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.

**ఇరాన్ సుప్రీం లీడర్ ఎంపికపై ట్రంప్ ప్రకటన !**

ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడి నేపథ్యంలో మొన్నటి వరకు ఉన్న ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందారు. ఆయన కార్యాలయం పై దాదాపు 30 బాంబులను ఇజ్రాయెల్ వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు, అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందారు. అయితే ఇలాంటి తరుణంలో



ఇరాన్ సుప్రీం లీడర్ ఎన్నిక విషయంలో తాను ఇన్వాల్వ్ అవుతానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. కామేని కుమారుడు ముజ్తబా ఖమేనీ సుప్రీం లీడర్ అయ్యే అవకాశం ఉందని... దీన్ని తాను అస్సలు అంగీకరించబోనని ట్రంప్ ప్రకటన చేయడం హాట్ టాపిక్ అయింది.

శాంతి, సామరస్యాన్ని తీసుకువచ్చే వ్యక్తిని ఇరాన్ సుప్రీం లీడర్ గా తీసుకురావాలని తాను కోరుకున్నట్లు వెల్లడించారు. యుద్ధం నడుస్తున్న నేపథ్యంలో ఖమేనీ కొడుకు ముజ్తబా ఖమేనీ సుప్రీం లీడర్ అయితే.. ప్రయోజనం ఉండదని.. టైం అస్సలు వృధా చేయకూడదని సూచనలు చేశారు. వెనిజులలో డెల్సీని ఎంపిక చేసినట్లుగానే తాను కూడా ఇరాన్ సుప్రీం లీడర్ నియామకంలో పాల్గొనాలని ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై ఖమేనీ వర్గీయులు చాలా సీరియస్ అవుతున్నట్లు తెలుస్తోంది. తమ సుప్రీం లీడర్ ఎంపికలో ఎవరి జోక్యం అవసరం లేదని చెబుతున్నారు.

# మంచిర్యాల జిల్లాలో రెండు ఇండ్లు దగ్ధం..
# మంటల్లో కరిగిపోయిన అరకిలో వెండి

**జనోదయ,మంచిర్యాల మార్చ్ 06:**

ఊరంతా హోలీ పండుగ వేడుకల్లో నిమగ్నమై ఉన్న వేళలో.. మంచిర్యాల జిల్లాలో అగ్నిప్రమాదం జరిగింది. రెండు ఇండ్లు తగలబడటంతో తీవ్ర నష్టం కలిగింది. మంగళవారం (మార్చి 03) కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా జనాలను భయాందోళనకు గురిచేసింది. గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదంలో దూరికే పోచన్న, ఎలాజి సమ్మయ్య కు చెందిన ఇండ్లు పూర్తిగా మంటల్లో కాలిపోయాయి. ఇళ్లలోని గృహోపకరణాలతో పాటు సుమారు లక్ష నగదు, అరకిలో వెండి చెవి కమ్మలు పూర్తిగా కాలిపోయినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అదే విధంగా ఆహార పదర్థాలు, బట్టలు మంటల్లో బూడిదైపోయాయి. ఉదయం జరిగిన ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మంటలు భారీగా ఎగసిపడటంతో.. పెద్ద ఎత్తున పొగలు కమ్ముకుని ఊరంతా వ్యాపించాయి. దీంతో స్థానికులు సంపు మోటార్ల సాయంతో మంటలు ఆర్పినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇండ్లు కాలిపోవడంతో కుటుంబాలు రోడ్డున పడ్డట్లు అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి తక్షణ సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.



# సైబర్ నేరగాళ్లు రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్‌ను నమ్మించి 98,888 రూపాయల దోపిడి

**జనోదయ, హైదరాబాద్, డిసెంబర్ 14**: సైబర్ నేరగాళ్లు సరికొత్త ఎత్తుగడలతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈడీ అధికారుల పేరుతో రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్‌ను నిలువు దోపిడీ చేసిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఇన్స్పెక్టర్ కె. వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ డివిజన్ హిమపురి కాలనీ కేబీఆర్ కన్వెన్షన్ సమీపంలో కంచర్ల సత్యనారాయణరెడ్డి రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నివసిస్తున్నాడు. గత నెల ఫిబ్రవరి 28 న గుర్తుతెలియని వ్యక్తులు ఉన్నతాధికారులుగా సత్యనారాయణరెడ్డికి ఫోన్ చేశారు. గుర్తుతెలియని మహిళ తాను సర్కిల్ ఇన్స్పెక్టర్ మేఘనారెడ్డిగా పరిచయం చేసుకుంది.

**కేసు నమోదు చేసిన సీఐ..**

సత్యనారాయణరెడ్డి పేరు మీద ఉన్న మొబైల్ నంబర్‌ను ఉగ్రవాద ఏజెంట్లకు రహస్య సమాచారాన్ని అందించడానికి ఉపయోగిస్తున్నారని ఆమె ఫోన్‌లో బెదిరించింది. అనంతరం మరో వ్యక్తి తాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అధికారిగా ఫోన్ చేసి సత్యనారాయణరెడ్డి వ్యక్తిగత గుర్తింపు వివరాలు బ్యాంక్ ఖాతా సమాచారాన్ని చెప్పాలని బెదిరించాడు. మనీలాండరింగ్ నేరంలో అతని ప్రమేయం ఉందని ఆరోపిస్తూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుంచి నకిలీ కేసు నివేదిక జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) నుంచి నకిలీ "గోప్యతా ఒప్పందం" ఉన్నాయని నిన్ను డిజిటల్ అరెస్టు చేస్తున్నట్టు బెదిరించాడు. దీంతో భయపడిన సత్యనారాయణరెడ్డి నుంచి ఫోన్ పే ద్వారా రూ. 98,888/లను బదిలీ చేయించుకున్నాడు. అనంతరం తేరుకున్న సత్యనారాయణరెడ్డి వెంటనే తమకు ఫిర్యాదు చేశాడని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.



# కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి



మొదటి పేజ్ తరువాయి..

ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక భద్రతా అంశాలు, పోలీస్ విభాగం బలోపేతం, మావోయిస్టుల అంశంపై చర్చించారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016లో మొదటిసారి ఐపీఎస్ క్యాడర్ రివ్యూ జరిగిందని, 2021లో జరగాల్సిన రివ్యూ ఆలస్యంగా 2025లో జరిగిందని.. ఆ సమయంలోనూ ఏడుగురు ఐపీఎస్లను మాత్రమే తెలంగాణకు కేటాయించారని అమిత్ షాకు సీఎం వివరించారు. మూడో క్యాడర్ రివ్యూను నిర్దేశిత సంవత్సరమైన 2026లోనే చేపట్టాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 83 ఐపీఎస్ అధికారులు ఉన్నారని.. వారి సంఖ్యను 105కు పెంచాలని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం రేవంత్ తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈగల్ ఫోర్స్ కార్యకలాపాలు, సైబర్ నేరాలు, సైబర్ సవాళ్లను ఎదుర్కోవడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోషిస్తున్న క్రియాశీలక పాత్రను వివరించారు. ఇక వెనుకబడిన జిల్లాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయంపైనా చర్చ జరిగింది. ఈ మేరకు

నిధులు ఇవ్వాలని అమిత్ షాను సీఎం రేవంత్రెడ్డి కోరారు.

మావోయిస్టుల అంశంపై సుదీర్ఘ చర్చ రాష్ట్రంలో మావోయిస్టుల అంశం, ప్రభుత్వం అనుసరించిన వ్యూహాలు, దక్కిన ఫలితాలు, మావోయిస్టుల లొంగుబాటు, పునరావాసం తదితర అంశాలపైనా అమిత్ షాకు రేవంత్రెడ్డి నివేదికను అందజేశారు. రాష్ట్రంలో గత రెండేళ్లలో గణనీయమైన మార్పులు వచ్చాయని, 591 మంది మావోయిస్టులు లొంగిపోయారని.. ఇది మంచి పరిణామమని అమిత్ షాకు సీఎం, పోలీసు ఉన్నతాధికారులు వివరించారు. తెలంగాణ నుంచి మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నది కేవలం 11 మందేనని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులు వెల్లడించిన భవిష్యత్ కార్యాచరణ వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులను కేంద్ర మంత్రి అమిత్షా' అభినందించారు. ఆపరేషన్ కగార్కు మంచి సహకారం అందించారని, ఆపరేషన్ పూర్తయ్యే వరకు ఇలాగే కొనసాగాలని, మిగతా మావోయిస్టులు కూడా లొంగిపోయేలా చూడాలని చెప్పారు. తెలంగాణలో ఈగిల్ టీమ్ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇక తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బెంగాల్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ తదితర మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల పోలీసులు, నాయకులు కూడా కేంద్ర హోంమంత్రితో భేటీ అయ్యారు.


# గల్ఫ్లో చిక్కుకున్న భారతీయులు..!



**జనోదయ, హైదరాబాద్ , మార్చ్ 06 :** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో 23 వేల మంది భారతీయులు చిక్కుకుపోయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్, అమెరికా దేశాలు దాడులకు దిగడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసి వేసింది. ఆ జలాల్లో ప్రయాణించే నౌకలపై దాడులు తప్పవని హెచ్చరించింది. దీంతో, ముడి చమురు రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. బిహార్ సీఎం సంచలన ప్రకటన.. నేడే రాజ్యసభకు నామినేషన్! ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న పలు ఆయిల్ ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆయిల్ ట్యాంకర్లపై జరిగిన దాడుల్లో కొందరు మరణించారు. వీరిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఇక భారత్ జెండాలతో ప్రయాణిస్తున్న 36 నౌకలు కూడా అక్కడి జలాల్లో నిలిచిపోయాయి. వీటిల్లో అధిక శాతం ముడి చమురు రవాణా నౌకలేనని తెలుస్తోంది. వీటితో పాటు కొన్ని కమర్షియల్ కార్గో, ఎల్పీజీ గ్యాసు తరలించే నౌకలు కూడా ఉన్నాయి. ఏడు నౌకలను స్వయంగా ప్రభుత్వ రంగ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్నట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధికి పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో భారత్ జెండాలు ఉన్న 12 నౌకలు, తూర్పు వైపున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో మరో 24 నౌకలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు, సౌదీ అరేబియాకు సమీపంలోని ఎర్రసముద్రంలో భారత జెండాలున్న నౌకలు లేవని సమాచారం. రెండు నౌకలు మాత్రం ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ ఏడెన్ జలాలను దాటుతున్నాయట. ఈ నౌకల్లో సుమారు 1,074 మంది భారతీయులు ఉన్నారట. యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రాంతాల్లో పరిస్థితిని భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ఆయా ప్రాంతాల్లోని నౌకలను జాగ్రత్తగా గమనిస్తోంది. అక్కడ ఇరుక్కుపోయిన భారతీయ సిబ్బందితో చర్చిస్తోంది. భారతీయ జెండాలు, సిబ్బంది ఉన్న నౌకల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా మంగళవారం కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

## బస్సులో ప్రయాణ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు దొంగిలింపు

గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన మారం పెల్లి జ్యోత్స్న (S/o మోహన్) కు చెందిన విద్యా సర్టిఫికెట్లు దొంగిలించబడిన ఘటన చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, బూరుగుపల్లి నుండి గంగాధర్ మీదుగా కరీంనగర్ వెళ్లే TS 02 UB 7794 నంబర్ గల బస్సులో గురువారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ప్రయాణిస్తున్నాడు. ఈ సమయంలో అతని వద్ద ఉన్న 10వ తరగతి (SSC) ఒరిజినల్ మెమో మరియు ఇంటర్మీడియట్ ఒరిజినల్ మెమో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు తెలిపాడు. రోజే కరీంనగర్‌లోని ఆర్టీసీ కార్యాలయంలో కండక్టర్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించడానికి వెళ్తున్నానని జోష్ణ తెలిపారు. బస్సులో రద్దీ ఎక్కువగా ఉండడంతో ఎప్పుడో తెలియకుండానే సర్టిఫికెట్లు ఉన్న ఫైల్ కనిపించకుండా పోయిందని తెలిపారు. కాబట్టి ఎవరికైనా ఆ సర్టిఫికెట్లు దొరికితే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని బాధితుడు కోరుతున్నాడు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 7013135159.


भारतीय गैर न्यायिक
बीस रुपये
रु.20
Rs.20
TWENTY RUPEES
INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
43AA 514929
THALLA SRINIVAS
LICENSED STAMP VENDOR

AFFIDAVIT

I, MARAMPELLI JYOTHSNA, D/O.MARAMPELLI MOHAN, Age 34 years, occup:Pvt.Job, Resident of H.No.1-130, Tadijerry village of Gangadhara mandal of Karimnagar dist. on solemn oath and affirmation state as under.

1) That I have appeared for the Secondary School Certificate Public Examination held in the month of March,2008 with Roll No.1107652 through ZPHS, BURUGUPALLY of Karimnagar dist. and appeared MPHW(FEMALE), at March, 2015 through Vivekananda Vocational College, Gangadhara with Roll No. 1518510949.

2) That the original SSC MEMORANDUM OF MARKS and Consolidated Memerandum of Marks of MPHW(FEMALE) which was issued to me by the Board of Secondary Education and Board of Intermediate Education have been lost by me while I was travelling from Burugupally to Gangadhara in a TSRTC Bus No. TS02-UB-7794 on 25-02-2026 and in spite of my best efforts, I am unable to trace it and it is lost beyond recovery. In case, if it is traced in future I shall submit it to the Board of Secondary Education and Board of Intermediate Education for cancellation. I may be prosecuted if the contents of this affidavit are found to be false.

3) That I am in need for a duplicate copy of the said certificate for which purpose I am hereby making this declaration as required by the Board of Secondary Education.

4) Therefore, I request the Police, Gangadhara to trace out the same and necessary action for the same.

"SWORN BEFORE ME"
on 05-03-2026 at Gangadhara
Karimnagar dist.TS.

GUJJULA LAXMA REDDY
ADVOCATE & NOTARY
G.O. Ms. No. 969/2011
NR/5060/2021
GANGADHARA-505 445,
Karimnagar (T.S.) INDIA

DEPONENT

//ATTESTED//

Date 05/03/2026

## డ్రగ్స్‌కు బానిసైన కుమారుడ్ని నరికి చంపిన తండ్రి

**జనోదయ ఇందల్వాయి, మార్చ్ 05 :**

చెడు వ్యసనాలకు బానిసై కుటుంబసభ్యులతోపాటు పొరుగువారిని వేధిస్తున్న కుమారుడ్ని గొడ్డలితో నరికి హతమార్చాడో తండ్రి. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం నల్లవెల్లిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం..“కొత్తగొల్ల కిషన్, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తుండగా.. చిన్న కుమారుడైన భానుప్రకాశ్ (23) ఐదో తరగతిలోనే చదువు మానేసి జులాయిగా తిరిగేవాడు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి రోజూ కుటుంబసభ్యులతో గొడవ పడేవాడు. గంజాయి సేవించేందుకు అప్పులు చేయడంతోపాటు తన తండ్రి పని చేసే వారి వద్ద నుంచి ముందే డబ్బు తెచ్చుకునే వాడు. ఈ క్రమంలోనే ఇరుగుపొరుగు వారితో గొడవ పడ్డాడు. కుమారుడి ప్రవర్తనతో విసుగు చెందిన కిషన్.. మద్యంమత్తులో నిద్రిస్తున్న భానుప్రకాశ్‌ను గొడ్డలి నరికి హతమార్చినట్లు” పోలీసులు తెలిపారు. గురువారం ఉదయం కిషన్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ఘటనస్థలానికి చేరుకున్న ఎస్సై సందీప్, సీఐ వినోద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




# నేడు లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

**జనోదయ, మందమర్రి మార్చి 5:**

పట్టణంలోని స్టేషన్ రోడ్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో శుక్రవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి కు సుకుమార చారి, రమణ చార్యులు తెలిపారు. గురువారం స్వామివారి సుప్రభాత సేవ అభిషేకం మహాగణపతి పూజ పూర్ణాహుతి మరియు ఎదురుకోలు కార్యక్రమా నిర్వహించామన్నారు. కళ్యాణ మహోత్సవ వేడుకల కు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.



# నిషేధిత పత్తి సాగుతో అనర్థాలు

**చెన్నూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోతు ప్రసాద్**

**జనోదయ మందమర్రి మార్చి 5:** ప్రభుత్వ నిషేధిత, గడ్డి మందు తట్టుకొని పెరిగే పత్తి సాగు వలన తీవ్ర అనర్థాలను ఎదుర్కోవాల్సి వస్తుందని చెన్నూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోతు ప్రసాద్ తెలిపారు. మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో గురువారం నిషేధిత పత్తి సాగు వల్ల కలుగు అనర్థాలపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిపి 4ఈపిఎస్పిఎస్ అను జీన్ ను విత్తనంలో చొప్పించి, తయారు చేసిన విత్తనాన్ని హెర్బిసైడ్ టాలరెంట్ పత్తిగా పేర్కొంటామని,ఈ పత్తిపై గ్లైపోసిట్ అను గడ్డి మందు పిచికారి చేసిన పత్తి పై ఎటువంటి ప్రభావం లేకుండా కేవలము గడ్డి జాతులు మాత్రమే అంతరిస్తాయని తెలిపారు. అటువంటి పత్తిని రైతులు వివిధ మార్గాలలో పొంది, సాగుచేస్తున్నారని, ఈ రకమైన పత్తి సాగు వలన భూమి కాలుష్యంతో పాటు భూగర్భ జలాల కాలుష్యం జరిగి, భూములు నిర్జీవంగా మారుతాయని వివరించారు. అదే విధంగా కలుపు నివారణకు గ్లైపోసెట్ అను గడ్డి మందును విరివిగా వినియోగించడం వలన పత్తి మొక్కలు కలుషితము కావడమే కాకుండా ఆ పత్తిని వినియోగించి నేసిన బట్టలు వినియోగించిన మనుషులకు సైతం చర్మ సంబంధిత క్యాన్సర్లు, పత్తి నుండి వేరు చేసిన గింజల నుండి తీసిన నూనె వినియోగించడం వలన మానవాళికి వివిధ రకాల జన్యు సంబంధ వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. నూనె తీసిన తర్వాత మిగిలిన పిప్పిని పశువులకు దానాగా వాడుట వలన పాలలో సైతం క్యాన్సర్ కారక అవశేషాలు ఉంటున్నట్లు గుర్తించడం జరిగిందని వివరించారు. అందుకే మన దేశంలో ఈ పత్తిని నిషేధించడం జరిగిందని తెలిపారు. రైతు సోదరులు ఎవరైనా ఇటువంటి విత్తనాలను అమ్మ చూపినట్లయితే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద నుండి మాత్రమే అనుమతి ఉన్న విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, కృషి సఖీ లు రజిత, వసంత,రైతులు కమల మనోహర్ రావు, రాయమల్లు, నారాయణరావు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.




# వివాహ వేడుకకు ముందు విషాదం.. తల్లి దారుణ హత్య

**జనోదయ రామడుగు మార్చి 5:**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కేంద్రంలో ఈరెళ్ల గౌరమ్మ (65)ను గుర్తుతెలియని దుండగులు గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో హత్య జరిగినట్టు అనుమానిస్తున్నారు. మరో మూడు రోజుల్లో పెద్ద కుమారుడు మహేష్ వివాహం జరగాల్సి ఉండగా.. అనూహ్యంగా ఆమె హత్యకు గురైంది. పెద్ద కుమారుడు మహేష్.. బంధువులకు పెళ్లి పత్రికలు ఇచ్చి తిరిగి వచ్చే సరికి తల్లి మృతిచెందడాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యాడు. మృతురాలు నివసిస్తున్న వీధిలో సీసీ కెమెరాలు పనిచేయక పోవటంతో నిందితుల ఆచూకీ తెలుసుకోలేక పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. విచారణ చేపట్టినట్లు సీఐ ప్రదీప్ కుమార్ తెలిపారు.



# కొండగట్టు అంజన్న సన్నిధిలో ఆన్‌లైన్ సేవలు

**జనోదయ, కొండగట్టు, మార్చి 5:**

ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం ఈవో రమాదేవి బుధవారం అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు.** ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కొండగట్టు అంజన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ఆలయంలో వీఐపీ భక్తులు, సాధారణ భక్తులు అన్న తేడా లేకుండా సమానంగా దర్శనం కల్పించాలని అర్చకులు, అధికారులకు ఆదేశించారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. గత ఈవో తీసుకున్న నిర్ణయాలు యథావిధిగా కొనసాగుతాయని ఆమె స్పష్టం చేశారు. భక్తులు సమర్పించే బంగారం, వెండి వంటి కానుకలకు తప్పని సరిగా రసీదులు అందజేయాలని సూచించారు. అలాగే కొండగట్టు అంజన్న సన్నిధిలో త్వరలో ఆన్‌లైన్ సేవలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇటీవల వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఈవోగా పనిచేసిన రమాదేవిని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానానికి ఫుల్ ఛార్జ్ ఈవోగా ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం భక్తులతో మాట్లాడి ఆలయంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరిహరనాథ్ సహా ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.





# పరుగుల వరదతో ఫైనల్లోకి




### టి20 ప్రపంచకప్‌లో తుది పోరుకు భారత్
### సెమీస్‌లో 7 పరుగులతో ఇంగ్లండ్‌పై గెలుపు
### మళ్లీ చెలరేగిన సంజు సామ్సన్
### బెతెల్ శతకం వృథా
### ఆదివారం న్యూజిలాండ్‌తో ఫైనల్

భారత జట్టు స్కోరు 253 పరుగులు... ఇందులో 18 ఫోర్లు, 19 సిక్స్‌లు.. వరల్డ్ కప్ చరిత్రలో ఏ జట్టూ కూడా ఇంత లక్ష్యాన్ని ఛేదించలేదు. ఇక గెలుపు లాంఛనమే, ఫైనల్ చేరడం ఖాయమనే అనిపించింది. కానీ ఇంగ్లండ్ కూడా ఏమాత్రం తగ్గలేదు. భారీ స్కోరును చూసి బెదిరిపోకుండా ఆ జట్టు కూడా 21 ఫోర్లు, 15 సిక్స్‌లతో ఆఖరి వరకూ పోరాడింది... కానీ అదృష్టవశాత్తూ టీమిండియా అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో చివరకు 7 పరుగులతో సూర్యకుమార్ బృందం గట్టెక్కింది.

గత మ్యాచ్ తరహాలోనే సంజు సామ్సన్ మరో అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును నడిపించగా... ఇంగ్లండ్ తరఫున జాకబ్ బెతెల్ శతకం జట్టును గెలిపించేందుకు సరిపోలేదు. చివర్లో కట్టుదిట్టమైన మన బౌలింగ్ భారత్‌ను ఫైనల్‌కు చేర్చింది. టి20 వరల్డ్ కప్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగా నిలిచేందుకు ఇక ఒకే ఒక్క విజయం భారత్‌కు కావాలి. ఆదివారం ఆఖరి సమరంలో న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోవడమే టీమిండియాకు మిగిలింది.

ముంబై: టి20 వరల్డ్ కప్‌ను నిలబెట్టుకునే ప్రయత్నంలో భారత జట్టు ఒకే ఒక్క అడుగు దూరంలో నిలిచింది. వరుసగా రెండోసారి మన టీమ్ తుది పోరుకు అర్హత సాధించింది. గురువారం వాంఖెడే మైదానంలో హోరాహోరీగా సాగిన రెండో సెమీఫైనల్ సమరంలో 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి భారత్ ఫైనల్లోకి అడుగు పెట్టింది.

టాస్ గెలిచిన ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సంజు సామ్సన్ (42 బంతుల్లో 89; 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా... శివమ్ దూబే (25 బంతుల్లో 43; 1 ఫోర్, 4 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 39; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక పరుగులు సాధించారు.

అనంతరం ఇంగ్లండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసి ఓడిపోయింది. జాకబ్ బెతెల్ (48 బంతుల్లో 105; 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీతో పోరాడినా జట్టుకు ఓటమి తప్పలేదు. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతుంది. భారత్, కివీస్ మధ్య టి20 వరల్డ్ కప్ ఫైనల్ జరగడం ఇదే తొలిసారి.

**పోటీ పడి సిక్సర్లు బాది...**

ఓపెనర్ అభిషేక్ శర్మ (9) మరోసారి విఫలమైనా... సామ్సన్, ఇషాన్ భాగస్వామ్యంతో భారత్ దూసుకుపోయింది. ఆర్చర్ తొలి ఓవర్లో వరుసగా 4, 6 కొట్టిన సామ్సన్ అతని రెండో ఓవర్లో కూడా 2 ఫోర్లు, సిక్స్ బాదాడు. మరోవైపు ఇషాన్ కూడా మూడు ఫోర్లు కొట్టడంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 67 పరుగులకు చేరింది. డాసన్ ఓవర్లో భారీ సిక్స్‌తో 26 బంతుల్లో సామ్సన్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకోగా, స్యామ్ కరన్ ఓవర్లో ఇద్దరూ కలిసి 20 పరుగులు రాబట్టారు.

రెండో వికెట్‌కు 45 బంతుల్లో 97 పరుగులు జోడించిన తర్వాత ఎట్టకేలకు ఇషాన్‌ను రషీద్ అవుట్ చేశాడు. అయితే స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కొనే వ్యూహంతో బ్యాటింగ్‌లో ముందుగా దూబేను పంపిన భారత్ ఫలితం రాబట్టింది. రషీద్ ఓవర్లో 2 భారీ సిక్స్‌లతో అతను చెలరేగాడు. ఆ తర్వాత ఆర్చర్ ఓవర్లో మరో రెండు సిక్స్‌లు బాదిన సామ్సన్ మరింత దూకుడుగా ఆడే ప్రయత్నంలో వెనుదిరిగాడు.

సూర్యకుమార్ (11) ఎక్కువసేపు నిలవలేకపోగా, ఓవర్టన్ ఓవర్లో హార్దిక్ పాండ్యా (12 బంతుల్లో 27; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మూడు ఫోర్లు కొట్టాడు. ఆర్చర్ వేసిన 19వ ఓవర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21; 3 సిక్స్‌లు) ఏకంగా మూడు భారీ సిక్సర్లతో రెచ్చిపోయాడు. 20వ ఓవర్లో పాండ్యా మరో 2 సిక్స్‌లు కొట్టడంతో స్కోరు 250 దాటింది. ఆఖరి 5 ఓవర్లలో భారత్ 76 పరుగులు సాధించడం విశేషం.

**టాపార్డర్ విఫలం...**

భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఆరంభంలోనే ఫిల్ సాల్ట్ (5) వికెట్ కోల్పోయింది. జోస్ బట్లర్ (17 బంతుల్లో 25; 4 ఫోర్లు, 1 సిక్స్), హ్యారీ బ్రూక్ (7), టామ్ బాంటన్ (17) కూడా ఎక్కువసేపు నిలవలేకపోయారు. అయితే బెతెల్ మాత్రం పోరాట పటిమ కనబర్చాడు. బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన అతను వరుణ్ చక్రవర్తి ఓవర్లో వరుసగా 6, 6, 6 బాదడం విశేషం. పాండ్యా ఓవర్లోనూ అతను వరుసగా సిక్స్, ఫోర్ కొట్టాడు. మరోవైపు విల్ జాక్స్ (20 బంతుల్లో 35; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) కూడా బెతెల్‌కు సహకరించాడు. వీరిద్దరు ఐదో వికెట్‌కు 39 బంతుల్లో 77 పరుగులు జోడించారు. జాక్స్ అవుటైన తర్వాత స్యామ్ కరన్ (18)తో కలిసి గెలిపించేందుకు బెతెల్ తీవ్రంగా ప్రయత్నించాడు. అయితే ఆఖరి 5 ఓవర్లలో 69 పరుగులు చేయాల్సిన దశలో రెండు ఓవర్లు వేసిన బుమ్రా 14 పరుగులు మాత్రమే ఇవ్వడంతో మ్యాచ్ భారత్ వైపు మళ్లింది.

45 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న బెతెల్... శివమ్ దూబే వేసిన చివరి ఓవర్ తొలి బంతికి రనౌట్ కావడంతో ఇంగ్లండ్ ఆశలు కోల్పోయింది. తర్వాతి ఐదు బంతుల్లో ఆర్చర్ (19 నాటౌట్) మూడు సిక్స్‌లు బాదినా లాభం లేకపోయింది.

**17 ఓవర్ల వరకు ఇంగ్లండ్‌దే పైచేయి...**

దాదాపు అసాధ్యమైన లక్ష్యమే అయినా ఇంగ్లండ్ పూర్తిగా తడబడలేదు. వికెట్లు పడుతున్నా పరుగుల వేగం మాత్రం తగ్గించలేదు. ఇరు జట్ల ఇన్నింగ్స్‌లను పోలిస్తే 17 ఓవర్లు ముగిసేసరికి ఇంగ్లండ్‌దే పైచేయిగా ఉంది. 10 ఓవర్లలో స్కోర్లు 119, 119తో సమంగా ఉండగా 15 ఓవర్లలో 177, 185తో ఇంగ్లండ్ ముందంజలో ఉంది.

17 ఓవర్లలో 205/4, 209/5తో వారిదే పైచేయి. అయితే చివరి 3 ఓవర్లు తేడా చూపించాయి. ఆర్చర్ వేసిన 19వ ఓవర్లో తిలక్ కొట్టిన 3 సిక్స్‌లు కీలకంగా మారాయి. దూబే వేసిన ఆఖరి ఓవర్లో 30 పరుగులు కాపాడుకోవాల్సి వచ్చింది కాబట్టి భారత్ బతికిపోయింది. మరికొన్ని పరుగులు తక్కువగా ఉన్నా కష్టమయ్యేది.

**సామ్సన్ క్యాచ్ వదిలేసి...**

గత మ్యాచ్ తరహాలో ఈసారి కూడా సామ్సన్ దూకుడైన బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. అయితే అతనికి ఈసారి అదృష్టం కూడా కలిసి వచ్చింది. సామ్సన్ 15 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఆర్చర్ బౌలింగ్‌లో మిడాన్ వద్ద కెప్టెన్ బ్రూక్ అతి సునాయాస క్యాచ్ వదిలేశాడు. దానికి ఇంగ్లండ్ ఫలితం అనుభవించింది.

